క్లుప్తంగా

కేయూ వీసీకి అభినందనలు

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీకి న్యాక్ ఏప్లస్ గ్రేడ్ వచ్చిన సందర్భంగా వీసీ తాటికొండ రమేష్‌ను వివిధ ఉద్యోగ సంఘాలు నాయకులు, పరిపాలన అధికారులు, ఉద్యోగులు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కేయూ ఫైనాన్స్ ఆఫీసర్ తోట రాజయ్య పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గ సొసైటీ కాలనీలోని మదర్ థెరిస్సా హోమ్‌కు లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమకొండ సభ్యుడు డాక్టర్ ఓంప్రకాశ్ రూ.5వేల విలువైన నిత్యావసర వస్తువులు, పండ్లను అందజేశారు. క్లబ్ ప్రతినిధులు చంద్రమోహన్, ప్రవీణ్, రాధాకృష్ణ, వైద్యులు మోహన్‌రావు, రాజేశ్వరి పాల్గొన్నారు.

పేద కుటుంబానికి చేయూత

కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ ఏఆర్‌ఆర్‌నగర్ కాలనీలో బుధవారం మృతి చెందిన శంకరయ్య మృతదేహాన్ని డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. పేద కుటుంబానికి చెందిన శంకరయ్య కుటుంబానికి అంతిమ సంస్కారాల నిమిత్తం ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ విజయశ్రీ, సందెల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

హసన్‌పర్తి: ఇటీవల మరణించిన ముచ్చర్లకు చెందిన బొక్క భిక్షపతి కుటుంబానికి బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి సహకారం అందించారు. ఈమేరకు బాధిత కుటుంబానికి బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీధర్, పాల్, మట్టెడ కర్ణాకర్, అనిల్, రాము, బొక్క ప్రవీణ్ పాల్గొన్నారు.

ట్రాన్స్‌జెండర్లకు ఉచిత రేషన్

వరంగల్ లీగల్: అర్హత గల సెక్స్ వర్కర్లు, ట్రాన్స్ జెండర్లకు ఉచితంగా 6కిలోల చొప్పున రేషన్ బియ్యం ఇవ్వాలని సంబంధిత అధికారులకు న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, జడ్జి ఉపేందర్‌రావు ఆదేశించారు. స్వచ్ఛంద సంస్థలు ఈకార్యక్రమాన్ని అమలు చేయడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఆచరణలో ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించనున్నట్లు జడ్జి ఉపేందర్‌రావు తెలిపారు. డీపీఎం స్వప్నమాధురి, రుద్రమాదేవి మహిళా మండలి, మారి వరంగల్, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ మారి భూపాలపల్లి సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టు ప్రత్యేక పీపీగా శ్రీనివాస్



వరంగల్ లీగల్: హనుమకొండ జిల్లా మొదటి అదనపు కోర్టు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా న్యాయవాది సిరబోయిన శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ హోంశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ డాక్టర్ జితేందర్ బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. 1990లో న్యాయశాస్త్రంలో పట్టభద్రుడైన నాటి నుంచి జిల్లా కోర్టులో శ్రీనివాస్ న్యాయవాదిగా సివిల్ క్రిమినల్ కేసుల్లో ప్రాక్టీస్ చేస్తున్నారు.

బీసీ మహిళా ఉపాధ్యక్షురాలిగా సాగంటి మంజుల



హన్మకొండ: బీసీ సంక్షేమ సంఘం అనుబంధ బీసీ మహిళా హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షురాలిగా హనుమకొండ గోపాల్‌పూర్‌కు చెందిన సాగంటి మంజులను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు మాడిశెట్టి అరుంధతి తెలిపారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ సంఘాన్ని బలోపేతం కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎంఎస్.రావు



హన్మకొండ: తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎంఎస్.రావును నియమించినట్లు ఆ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు నాయిని భరత్ తెలిపారు. టీఎస్ ఆర్టీసీలో ఉద్యోగిగా పనిచేస్తున్న హనుమకొండకు చెందిన ఎంఎస్.రావును రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ ఆదేశాల మేరకు ఈ పదవిలో నియమించినట్లు భరత్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ రవీందర్‌కు సన్మానం

నయీంనగర్: తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్‌ను ప్రెస్ క్లబ్ కార్యవర్గం, యూనియన్‌ల నాయకులు ఘనంగా సన్మానించారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో పిట్టల రవీందర్‌ను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బి.సదయ్య, కార్యవర్గ సభ్యులు, యూనియన్‌ల నాయకులు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు గోకారపు శ్యామ్, సంయుక్త కార్యదర్శి సంపెట సుధాకర్, కార్యవర్గ సభ్యులు దిలీప్‌కుమార్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు దాసరి కృష్ణారెడ్డి, టీయూడబ్ల్యూజే జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కె.సంతోష్, టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు టీవీ రాజు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి



రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



వరంగల్ చౌరస్తా: ఉరితాళ్లతో నిరసన తెలుపుతూ..



మడికొండలో దిష్టిబొమ్మను దహనం చేస్తూ..

వరంగల్: ఉచిత కరెంటుపై చేసిన వ్యాఖ్యలకు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన అన్నారు. ఏనుమాముల మార్కెట్ ప్రధాన గేటు వద్ద రేవంత్ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. కార్యక్రమంలో టి.సారయ్య, పత్రి సుభాష్, గంధ్రతి భాస్కర్, రాజపోశయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉరితాళ్లతో బీఆర్‌ఎస్ నాయకుల నిరసన

వరంగల్ చౌరస్తా: శాఫ్ మాజీ డైరెక్టర్, బీఆర్‌ఎస్ నాయకుడు రాజనాల శ్రీహరి ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తాలో రైతులతో కలిసి పలువురు నాయకులు ఉరితాళ్లు బిగించుకొని నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రసాద్, కుంభం శివ పటేల్, బండి శివకుమార్, మట్టెవాడ కుమార్, శివ, రాంచందర్, కిరణ్, రమేష్, రాజు, మంజుల, రాణి, సునీత, అనిత, రజిత, సంధ్య పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

కరీమాబాద్: కరెంటు సరఫరా విషయంలో రైతులకు వ్యతిరేకంగా పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మాట్లాడారని ఆరోపిస్తూ బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నాయుడు పంపు జంక్షన్ వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈమేరకు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, కార్పొరేటర్లు మరుపల్ల రవి, సిద్ధం రాజు, దిడ్డి కుమారస్వామి, పోశాల పద్మ, ఉమ, ఆర్టీఏ సభ్యుడు గోరంట్ల మనోహర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, నాయకులు వేముల నాగరాజు, ముష్కమల్ల సుధాకర్, దామోదర్‌యాదవ్, మరుపల్ల గౌతం, నాగపూరి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



కరీమాబాద్: ధర్నా చేస్తున్న నాయకులు

తిమ్మాపురం క్రాస్‌రోడ్డులో..

కరీమాబాద్: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 43వ డివిజన్ తిమ్మాపూరం క్రాస్‌రోడ్డులో కార్పొరేటర్ ఈదురు అరుణ ఆధ్వర్యంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఊకంటి వనంరెడ్డి, విక్టర్, స్పందన, సంపత్‌రెడ్డి, రవి, హనుమాన్‌రెడ్డి, షణ్ముకరెడ్డి, భరత్, విక్టోరియా, అర్చన, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

మడికొండలో నిరసన

మడికొండ: తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఇస్తున్న విద్యుత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు మడికొండ చౌరస్తాలో బుధవారం దహనం చేశారు. కార్యక్రమంలో 45, 46వ డివిజన్ల కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్‌రావు, మునిగాల సరోజన, మెట్టుగుట్ట చైర్మన్ దువ్వ నవీన్, మాజీ చైర్మన్ అల్లం శ్రీనివాస్, మడికొండ గ్రామశాఖ అధ్యక్షుడు వల్లెపు ఉపేందర్, బీఆర్‌ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ నర్మెట భిక్షపతి, నాయకులు తాడూరి మోహన్, గంగారపు వీరేష్, శిరుమల్ల దశరథం, వెన్నమల్ల రమేష్, బుర్ర రాజన్‌బాబు, తుర్పాటి అబ్బసాయిలు, పల్లపు రాజ్‌కుమార్, కుమార్‌రాజ, బరిగల కృష్ణమూర్తి, కుమార్‌బాబు, కాళేశ్వరపు రాజేందర్, పసుల కిషన్ పాల్గొన్నారు.

రైతన్నకు అండ.. కాంగ్రెస్ జెండా



కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



రామన్నపేట: ఆందోళన చేస్తున్న నాయకులు

కాశిబుగ్గ: రాష్ట్రంలోని రైతులకు ఎల్లప్పుడు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ ఒక్కటే అని పీసీసీ నాయకుడు మహ్మద్ అయూబ్ అన్నారు. కాశిబుగ్గ ఓసిటీలోని ఏజేమిల్స్ సబ్‌స్టేషన్ ఎదుట సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను బుధవారం దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్‌ను 2004లోనే కాంగ్రెస్ ఇచ్చిందని గుర్తుచేశారు. సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు కూడా కాంగ్రెస్ పార్టీయే ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో బాషపాక సదానందం, గొల్లన రవి, దాసి రాందేవ్, జన్ను అదాం, మహమూద్ పాషా, గిన్నారం రాజు, దినేష్, కిన్నెర రవి, తజమ్ముల్, కిషన్, గౌస్ పాల్గొన్నారు.

పోతనరోడ్డులో ధర్నా

రామన్నపేట: రేవంత్‌రెడ్డి మాటలను వక్రీకరించి ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు పంపాలని బీఆర్‌ఎస్ ప్రభుత్వం చూస్తోందని కాంగ్రెస్ అన్నారు. ఈమేరకు మంత్రి కేటీఆర్ మాటలకు నిరసగా వరంగల్ పోతన రోడ్డులోని సబ్‌స్టేషన్ వద్ద కాంగ్రెస్ నాయకులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పుల్లోకి తెలంగాణను సీఎం కేసీఆర్ నెట్టారని ఆరోపించారు. కార్యక్రమంలో నల్గొండ రమేష్, కొత్తపల్లి శ్రీనివాస్, మీసాల ప్రకాశ్, కాంగ్రెస్ అధ్యక్షురాలు నారగోని స్వప్న, మురళి, గిరిగిరి పుష్ప, వినోద్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు చెల్లించాలి



వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు, నాయకులు



హనుమకొండ కలెక్టరేట్ ఎదుట..

కరీమాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వంట చేస్తున్న కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి డిమాండ్ చేశారు. ఈమేరకు వరంగల్ కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం అడిషనల్ కలెక్టర్ శ్రీవత్సకు వినతిపత్రం అందజేశారు. రజని, సారిక, అనసూర్య, మేరి, ఎల్లమ్మ, సుజాత, మల్లికాంబ, లక్ష్మి, సరోజన, ఉమ, రాజు, మధుకర్, రాఘవరెడ్డి, యాకుబ్‌పాషా పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విద్యారణ్యపురి: మూడు రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.లింగారెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు హనుమకొండలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అలాగే, కార్మికులకు పెంచుతున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించిన వేతనాలను అమలు చేయాలని డీటీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సుదర్శనం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ఆందోళన

కాజీపేట: హనుమకొండ కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు బుధవారం ఆందోళన నిర్వహించారు. గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు ఎరియర్స్‌తో సహా పెండింగ్‌లో ఉన్న వేతనాలు కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈమేరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లో అధికారులకు వినతిపత్రం అందజేశారు.

'నమ్మించడంలో కేసీఆర్ ఘనుడు'

హసన్‌పర్తి: ప్రజలను నమ్మించడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనుడని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని రాజేందర్‌రెడ్డి విమర్శించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ ఉద్యోగులు హసన్‌పర్తి మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపడుతున్న శిబిరాన్ని నాయిని రాజేందర్‌రెడ్డి బుధవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, తెలంగాణ పంచాయతీ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కోశాధికారి చాతళ్ల సదానందం, జిల్లా ఇన్‌చార్జ్ శివ, మండల అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, దీక్ష శిబిరాన్ని బీఎస్పీ వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షుడు చాతళ్ల వేణుగోపాల్, తదితరులు సందర్శించి సంఘీభావం ప్రకటించారు.



మాట్లాడుతున్న నాయిని రాజేందర్‌రెడ్డి

విలువలతో కూడిన విద్య గొప్పది

కరీమాబాద్: విలువలతో కూడిన విద్య ఎంతో గొప్పదని సీడబ్ల్యూసీ చైర్మన్ మండల పరశురాములు అన్నారు. గ్రేటర్ పరిధిలోని ఉర్సు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సమితి కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో మానవ, బాలల అక్రమ రవాణాపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ విలువలు ఎంతో గొప్పవని చెప్పారు. సామాజిక మాధ్యమాల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం రమేష్‌బాబు, శ్రీనివాసరెడ్డి, కిషన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఉత్తర్వుల్లోని వేతనాలు అందించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వరంగల్ చౌరస్తా: డీఈఎం ఉత్తర్వుల్లో పేర్కొనట్లుగా వేతనాలు అమలు చేయాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సీకేఎం ఆస్పత్రి సూపరింటెండెంట్ నిర్మల కుమారికి ఏఐటీయూసీ నాయకులు, తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ మాట్లాడుతూ థర్డ్ పార్టీ కింద పనిచేస్తున్న కార్మికులకు అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు ఇవ్వడం లేదని తెలిపారు. ప్రతి కార్మికుడికి రూ.15,600 ఇవ్వాల్సి ఉండగా నెలకు కేవలం 11,063 మాత్రమే ఖాతాలో జమ చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వేతనాలు ఇవ్వకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కలకోట రాజు నాగవెల్లి శంకర్, పిడికల శోభ, కవిత, సంధ్య, రవిందర్, జీవన్, సురేష్, అనిత, దేవేందర్, శ్రీను, కొమ్మాలు ఉన్నారు.

బాధిత మహిళలకు అండగా 'సఖి'

కాజీపేట అర్బన్: ఆపదలో ఉన్న మహిళలు, బాలికలకు సఖి వన్‌స్టాప్ సెంటర్ అండగా నిలుస్తోందని సఖి వన్‌స్టాప్ సెంటర్ కేస్ వర్కర్ వినీల తెలిపారు. కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలో మహిళా చట్టాలపై బుధవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ సౌజన్యంతో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సారథ్యంలో బాధిత మహిళలకు సఖి వన్‌స్టాప్ సెంటర్ సేవలందిస్తోందని వివరించారు. సఖి సేవలకు 0870 – 2452112, 181 నంబర్లలో సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, మహిళలు, బాలికలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సఖి సెంటర్ కేస్ వర్కర్ వినీల

విద్యాసంస్థల బంద్ విజయవంతం



ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

రామన్నపేట: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం తలపెట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైందని వామపక్ష విద్యార్థి సంఘాలు తెలిపాయి. ఈ సందర్భంగా పలు విద్యార్థి సంఘాల నాయకులు పాపయ్యపేట చమన్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత విధానాల వల్ల ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యల వలయంలో చిక్కుకుని విలవిలాడుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకుల పోస్టులు భర్తీ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. విద్యను అంగడి సరుకుగా మార్చేసి ప్రైవేట్ విద్యాసంస్థలు దోచుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు రోహిత్, ఫర్కాన్, గూడ సాయిరాం, పిట్టల సాయికుమార్, సాయి మోహన్, చుక్క ప్రశాంత్, సాగర్, శశి, అభి, అక్షిత, శృతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అర్చకుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

హన్మకొండ కల్చరల్: అర్చకుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వ కృషి చేస్తోందని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. నగరానికి బుధవారం వచ్చిన వినోద్‌కుమార్‌ను రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమితి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 23న కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో బ్రాహ్మణ, 21కులాల అర్చకులు, ధూప, దీప నైవేద్య అర్చకులతో నిర్వహించనున్న బ్రాహ్మణ శంఖారావం, బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనానికి హాజరు కావాలని ఆహ్వానించారు. వినోద్‌కుమార్‌తో పాటు రాష్ట్ర చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎంపీ పసునూరి దయాకర్, మండలి చైర్మన్ బండా ప్రకాశ్‌ను కూడా ఆహ్వానించారు. కార్యక్రమంలో సమితి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ, రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణరావు, ప్రధాన కార్యదర్శి నవీన్‌కుమార్ శర్మ, శంఖారావం ఆహ్వాన సంఘం అధ్యక్షుడు విష్ణుదాసు పాల్గొన్నారు.



డైరీ అందజేస్తున్న గంగు ఉపేంద్రశర్మ

సంక్షిప్తంగా

కార్పొరేటర్ అభినవ్‌భాస్కర్‌కు డాక్టరేట్

కేయూ క్యాంపస్: కాకతీయ విశ్వవిద్యాలయంలోని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కళాశాల పరిశోధకుడు, 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్‌భాస్కర్‌కు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. 'ప్రమోషన్ ఆఫ్ టూరిజం ఇన్ తెలంగాణ స్టేట్ – ఏ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ టూరిజం ప్లేసెస్ అనే అంశంపై రిటైర్డ్ ప్రొఫెసర్ సీహెచ్ రాజేశం పర్యవేక్షణలో పరిశోధన చేసి సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి అభినవ్‌భాస్కర్‌కు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల విభాగం నియంత్రణ అధికారి మల్లారెడ్డి తెలిపారు.

వైజయంతుల శ్రీరామ్‌శర్మకు డాక్టరేట్

హన్మకొండ కల్చరల్: వరంగల్ శివనగర్‌కు చెందిన వైజయంతుల శ్రీరామ్‌శర్మకు తెలుగు విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను అందజేసింది. వరంగల్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భట్టు రమేష్ పర్యవేక్షణలో వేదోక్త బ్రాహ్మణుల జీవిత చక్ర సంబరాలు – వరంగల్ జిల్లా, ఒక పరిశీలన అనే అంశంపై సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి శ్రీరామ్ శర్మకు హైదరాబాద్‌లో రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ చేతుల మీదుగా పట్టా అందజేశారు.

స్రవంతికి డాక్టరేట్

ఖిలా వరంగల్: గణపతి ఇంజనీరింగ్ కళాశాల రంగశాయిపేటలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న తూర్పుకోటకు చెందిన జటబోయిన స్రవంతికి రాజస్తాన్‌లోని మేవార్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. గైడ్ డాక్టర్ మేఘన దూబే, డాక్టర్ నిరంజన్ పర్యవేక్షణలో ఏ స్టడీ ఆఫ్ మ్యాప్ రెడ్యూస్ వర్క్‌లోడ్ ఆఫ్ బిగ్ డాటా ఫర్ ఇంప్రూవింగ్ జాబ్ ఆర్డరింగ్ అండ్ స్లాట్ కాన్ఫిగరేషన్ అనే అంశంపై చేసిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి స్రవంతికి మేవార్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది.

నిరుద్యోగులు ఏకం కావాలి

హన్మకొండ: నిరుద్యోగులంతా ఏకం కావాలని బహుజన సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజు, జిల్లా ఇన్‌చార్జ్ బొల్లంపల్లి సారయ్య పిలుపునిచ్చారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బహుజన విద్యార్థి గర్జన బహిరంగ సభ కరపత్రాలను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమకొండలో ఈనెల 20న బహుజన విద్యార్థి గర్జన సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు మహమ్మద్ మినాజ్, హనుమ విరాజ్, బొట్ల నితిన్, మంజుల, మణి, నితీష్, రాజేష్, అమ్మ సాంబయ్య, పసుల వినయ్, అంబేద్కర్, గంధం గట్టన్న తదితరులు పాల్గొన్నారు.

కొమురయ్య సేవలు చిరస్మరణీయం

ఖిలా వరంగల్: వరంగల్ జిల్లా గౌడ సంక్షేమ సంఘం బలోపేతం, గీత కార్మికుల సంక్షేమానికి ఉమ్మగాని కొమురయ్యగౌడ్ చేసిన సేవలు చిరస్మరణీయమని గోపా జిల్లా కార్యవర్గ సభ్యుడు అనంతుల రమేష్‌గౌడ్ కొనియాడారు. గవిచర్ల క్రాస్‌రోడ్డులోని గణేష్‌నగర్‌లోని స్వగృహంలోనే కొమురయ్య (82) ఇటీవల మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబాన్ని జిల్లా గోపా ప్రతినిధులతో కలిసి బుధవారం రమేష్ పరామర్శించారు. సుధాకర్, ఉమేందర్, కన్న సాంబయ్య, జక్కుల మధు, పోశాల సురేష్, మదూరి సోమన్న, పోశాల మల్లికార్జున్, బత్తిని సుభాష్, వీరగోని రాజు, భూసారపు వెంకటేశ్వర్లు, పోశాల సారంగపాణి, నర్మెట్ట సురేష్, కార్పొరేటర్లు నరేందర్, అరుణ, పాల్గొన్నారు.

రేపటి నుంచి ఉచిత యోగా శిక్షణ తరగతులు

హన్మకొండ: హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఈనెల 14వ తేదీ నుంచి ఉచిత యోగా శిక్షణ తరగతులు ప్రారంభించనున్నట్లు ప్రముఖ యోగా గురువు పోశాల శ్రీనివాస్ తెలిపారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం 6గంటల నుంచి 7గంటల వరకు 21 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 85558 73700 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చాలి

కాశిబుగ్గ: నగరంలోని రిలోడ్ షూటింగ్ అకాడమీలో శిక్షణ పొంది జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన షూటర్లు ఉత్తమ ప్రతిభ కనబర్చాలని మిల్స్‌కాలనీ సీఐ ముస్కె శ్రీనివాస్ అన్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన షూటర్లు రజనికుమార్, నవీన్‌గౌడ్, చంద్రశేఖర్, సాయిప్రసాద్, సుజితాదేవి, జ్యోతి, దినకర్, కౌశల్, కార్తీక్, యశస్వి, తాన్సిని అభినందించారు. రిలోడ్ నిర్వాహకులు సీఐ ఎ.ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించండి

నయీంనగర్: నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను 6వ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు ఆదేశించారు. హనుమకొండలోని ఈద్గా ప్రాంతంలో రూ.60 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను మధు బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దేవేందర్, సుమన్, అజయ్, కిషోర్, రాము, అజాజ్, ప్రదీప్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఎస్సైకి సన్మానం

మడికొండ: మడికొండ పోలీసుస్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వర్తించి టాస్క్‌ఫోర్స్‌కు నర్సింహరావు బదిలీ అయ్యారు. ఈమేరకు ఎస్సైని పోలీసుస్టేషన్‌లో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు పాన గోటి వెంకట్ రావు, గడ్డం మహేందర్, నాయకులు ఎలగొండ శివ, నిఖిల్‌రావు, గడ్డం కిరణ్, రాజ్‌కుమార్, కళ్యాణ్, దేవరాజ్, తదితరులు సన్మానించారు.

బీసీలకు సముచిత స్థానం కల్పించాలి

కాజీపేట: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించని రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పడానికి బీసీ కులాలు సిద్ధంగా ఉండాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు. ఈనెల 15న కేబీఆర్ పార్కులో జరగనున్న బీసీ రాజకీయ ప్లీనరీ వాల్‌పోస్టర్లను కాజీపేట 61వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీలో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వండ్లకొండ వేణుగోపాల్ గౌడ్, దాడి మల్లయ్య యాదవ్, తాళ్ల సంపత్ కుమార్, కర్నె రవిందర్, రవిందర్, గౌని సాంబయ్య, శ్రీనివాస్, పంజాల మధు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్ ప్రకాశ్‌రావుకు కేటాయించాలి

రామన్నపేట: రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే టికెట్‌ను మాజీ మేయర్ గుండా ప్రకాశ్‌రావుకు కేటాయించాలని వరంగల్ ఎల్ఐసీ ఏజెంట్ల సమాఖ్య అధ్యక్షుడు వాసిరెడ్డి అప్పారావు కోరారు. వరంగల్ పోచమ్మమైదాన్‌లోని రత్న హోటల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్ఐసీ ఆఫ్ ఇండియా లెవల్‌లో మూడవ ర్యాంకు సాధించిన గుండా ప్రకాశ్‌రావు.. మాజీ మేయర్‌గా పనిచేసిన అనుభవంతో పాటు రాజకీయాల్లో 40ఏళ్ల అనుభవం ఉందని వివరించారు. సమావేశంలో ఏజెంట్ల సమాఖ్య కార్యదర్శి కాలే యాదగిరి, గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, సదానందం, కూన మొగిళి, కుమారస్వామి, సాయికుమార్ పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్‌కు అభినందన

హన్మకొండ చౌరస్తా: సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ కేజీ.బాలక్రిష్ణన్‌ను మాజీ కార్పొరేటర్ బోడ డిన్నా న్యూఢిల్లీలోని ఆయన నివాసంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. దళిత, క్రిస్టియన్లకు ఎస్సీ హోదా ఇవ్వాలా వద్దా అనే అంశంపై కేంద్రం ప్రత్యేకంగా వేసిన కమిషన్‌కు బాలక్రిష్ణన్‌ను చైర్మన్‌గా నియమించడంపై సంతోషం వ్యక్తం చేస్తూ పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

కేయూ క్యాంపస్: తెలంగాణ రాష్ట్రంలో 13 విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు కాకతీయ యూనివర్సిటీలోని మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎదుట బుధవారం ధర్నా చేశారు.కార్యక్రమంలో జేఏసీ కోచైర్మన్ జరుపుల చందూలాల్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగయ్య, డాక్టర్ వీణ, తూర్పాటి వెంకటేష్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ జిత్య, డాక్టర్ చీకటి శ్రీనివాస్, స్వప్న, కిషన్, వాణిశ్రీ, శ్రీజ, యశస్విని, సాహితీ, సుధీర్, కుమార్, శ్రీనివాస్, కోటి, సాయితరుణ్, దీప్తి, వైష్ణవి, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

ఖిలా వరంగల్: వరంగల్ తూర్పు నియోజకవర్గ బీజేపీ నాయకులు పాక సుధాకర్, బెస్త సంఘం మహిళా అధ్యక్షురాలు పొక్కుల సరోజన, తానం శ్రీనివాస్, జన్ను ప్రభాకర్.. ఎమ్మెల్యే నరేందర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో బుధవారం చేరారు.

బోనాల పండుగ



కరీమాబాద్: 40వ డివిజన్ డీకే.నగర్‌లో బుధవారం మైసమ్మ బోనాల ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ మేయర్ గుండు సుధారాణి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం ఎత్తుకుని మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మరుపల్ల రవి, కుండె రాజు, పూజారి విజయ్‌తోపాటు కుమారస్వామి, నరసింహ, సర్వేశం, మల్లేశం పాల్గొన్నారు.

రామన్నపేట: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని వరంగల్ నగరంలోని శాంతినగర్‌లో మహిళలు బోనాల పండుగను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. వేడుకల్లో ఆడెపు రవిందర్, ఆడెపు స్వరూప, ఉమాదేవి, ఉష, తిరుమల, నీలిమ, పద్మ, మాధవి, దీపిక, రాధిక, సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.